# జగనన్న నవరత్నాలు+

## మీ డ్రీమ్స్, నా స్కీమ్స్



మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# మేనిఫెస్టో 2024

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# 2024



# విషయ సూచిక


07 మహిళా స్వశక్తికి ముందడుగు

09 రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది

11 యువతకు ఉజ్వల భవిష్యత్తు

13 మెరుగైన మౌలిక సదుపాయాలు

15 పారిశ్రామికాభివృద్ధి – స్వయం ఉపాధికి ఊతం

17 మన పిల్లలను గ్లోబల్ సిటిజన్లుగా

19 అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం


21 విప్లవాత్మక సుపరిపాలన

23 స్మార్ట్ సిటీలతో పురోగతి

01



మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్



# మహిళా స్వశక్తికి ముందడుగు

- ★ జగనన్న అమ్మఒడి సాయం రూ. 15,000 నుంచి రూ. 17,000కు పెంపు. పిల్లలను బడికి పంపే ప్రతి పేద తల్లికి మరో రూ. 85,000 అందిస్తాం
- ★ వైయస్ఆర్ చేయూత సాయం ఇకపై రూ. 1,50,000, 45-60 ఏళ్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు వచ్చే ఐదేళ్లలో 4 విడతల్లో మరో రూ. 75,000 ఇస్తాం
- ★ వైయస్ఆర్ కాపు నేస్తం సాయం ఇకపై రూ. 1,20,000, 45-60 ఏళ్ల కాపు అక్కచెల్లెమ్మలకు వచ్చే ఐదేళ్లలో 4 విడతల్లో మరో రూ. 60,000 ఇస్తాం
- ★ వైయస్ఆర్ ఈబీసీ నేస్తం సాయం ఇకపై రూ. 1,05,000, 45-60 ఏళ్ల అగ్రవర్ణాల్లోని నిరుపేద అక్కచెల్లెమ్మలకు వచ్చే ఐదేళ్లలో 4 విడతల్లో మరో రూ. 60,000 ఇస్తాం

## వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం

- వైయస్ఆర్ '0' వడ్డీ మరియు వైయస్ఆర్ కళ్యాణమస్తు - షాదీ తోఫాను కొనసాగిస్తాం
- అర్హులై ఉండి ఇళ్ల పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇళ్ల పట్టాలు ఇస్తూ, ఇళ్ల నిర్మాణాలను కొనసాగిస్తాం


మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్



# రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది

★ వచ్చే 5 ఏళ్లలో ప్రతి రైతు కుటుంబానికి నేరుగా మరో రూ. 80,000 అందిస్తాం.
రైతు భరోసా ఏటా రూ. 13,500 నుంచి రూ. 16,000కు పెంపు

## వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం

- ఉచిత పంటల బీమా, సున్నా వడ్డీ పంట రుణాలు, ఇన్‌పుట్ సబ్సిడీ మరియు పగటిపూటే వ్యవసాయానికి ౯ గంటల ఉచిత కరెంట్ అందిస్తాం
- జిల్లా స్థాయిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రతి నియోజకవర్గంలో గోదాములు మరియు శీతలీకరణ గిడ్డంగులు అవసరం మేరకు ఏర్పాటు
- ఆక్వాజోన్‌లో ఉన్న 10 ఎకరాలలోపు ఆక్వా రైతులకు కరెంట్ యూనిట్ రూ. 1.50కే ఇవ్వడం కొనసాగిస్తాం

03





# యువతకు ఉజ్వల భవిష్యత్తు

- తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీ, 26 జిల్లాల్లో స్కిల్ కాలేజీలు, 175 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేసి యువతను నైపుణ్య శిక్షణ ద్వారా ఉద్యోగాలకు సిద్ధం చేస్తాం
- నైపుణ్య శిక్షణ పొందే సమయంలో అబ్బాయిలకు - రూ. 2,500, అమ్మాయిలకు - రూ. 3,000 చొప్పున ప్రతి నెలా పెయిడ్ ఇంటర్న్‌షిప్ ఇస్తాం
- విశాఖపట్నంలో స్టార్టప్ హబ్ & ఇంటర్నేషనల్ వీసీ మెంటర్‌షిప్ సెల్ ఏర్పాటు చేస్తాం
- క్రమం తప్పకుండా గ్రూప్-1, గ్రూప్-2 మొదలైన పోటీ పరీక్షల నోటిఫికేషన్లు ప్రకటించి యూపీఎస్సీ తరహాలో నిర్దిష్ట సమయంలో పరీక్షలు నిర్వహిస్తాం
- విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి క్రీడా స్టేడియం, జిల్లా స్థాయిలో క్రీడా మౌలిక వసతుల కల్పనతో పాటు 'ఆడుదాం ఆంధ్రా' కొనసాగిస్తాం

04


APL
MAERSK
MAERSK SEALAND
EVERGREEN
మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్



# మెరుగైన మౌలిక సదుపాయాలు

- రోడ్ల మరమ్మతులు మరియు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ
- ప్రతి ఇంటికీ పైపుల ద్వారా సురక్షిత తాగునీరుపై ప్రత్యేక శ్రద్ధ
- సుమారు రూ. 20 వేల కోట్లతో 4 పోర్టులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు పూర్తి చేస్తాం. పోర్టులు మరియు తీరప్రాంత అభివృద్ధితో ఉద్యోగాలు, సంపదను సృష్టిస్తాం
- రూ. 4,592 కోట్లతో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పూర్తి చేస్తాం



05

మీ డ్రీమ్స్, నా స్కీమ్స్

జగన్ అజెండా

వైయస్ఆర్ కాంగ్రెస్



# పారిశ్రామికాభివృద్ధి – స్వయం ఉపాధికి ఊతం

- ఎమ్ఎస్ఎమ్ఈలకు ఇప్పటికే రెండు సార్లు ప్రోత్సాహకాలు ఇచ్చాం. ఇకపై ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా అడుగులు
- ప్రతి జిల్లాలో పీపీపీ పద్ధతిలో ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధికి అడుగులు
- గిగ్ కార్మికులు పని సమయంలో ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ. 5 లక్షలు ప్రమాద బీమా అందిస్తాం
- జగనన్న తోడు ద్వారా గరిష్ఠంగా రుణపరిమితి రూ. 10,000 నుంచి రూ. 15,000కు తక్షణమే పెంపు, సక్రమంగా రుణాలు చెల్లించేవారికి ఏటా రూ. 1,000 పెంచుకుంటూ రూ. 20,000 వరకు ఇస్తాం
- సొంత టిప్పర్/లారీ నడిపేవారికి కూడా వైయస్ఆర్ వాహనమిత్ర అందిస్తాం. ఆటో, మ్యాక్సీక్యాబ్, టాక్సీ, టిప్పర్/లారీ డ్రైవర్లు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ. 10 లక్షలు ప్రమాద బీమా అందిస్తాం
- ఆటో, టాక్సీ, లారీ కొనుగోలు కోసం బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే వారికి రూ. 3 లక్షల వరకు... వారిపైన 6% వరకే వడ్డీ భారం ఉండేలా, మిగతా వడ్డీ భారాన్ని మేమే భరిస్తాం

### వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం

వైయస్ఆర్ వాహనమిత్ర, జగనన్న చేదోడు, వైయస్ఆర్ మత్స్యకార భరోసా, వైయస్ఆర్ లా నేస్తం, వైయస్ఆర్ నేతన్న నేస్తం కొనసాగిస్తాం


మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్




# మన పిల్లలను గ్లోబల్ సిటిజన్లుగా

- అన్ని ప్రభుత్వ బడుల్లో, బడుల రూపురేఖలు మార్చే మనబడి నాడు-నేడు పూర్తి చేస్తాం. అన్ని సంక్షేమ హాస్టళ్లకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరిస్తాం
- జగనన్న విదేశీ విద్యాదీవెనకు ఎంపిక కాని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు ఈ ఏడాది నుంచి విదేశీ విద్యకు వారు తీసుకునే రుణంలో రూ.10 లక్షల వరకు పూర్తి వడ్డీని కోర్సు పూర్తయ్యే వరకు లేదా గరిష్టంగా 5 ఏళ్ల పాటు చెల్లిస్తాం

## వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం

అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యాకానుక, విదేశీ విద్యాదీవెన, టోఫెల్, ఐబీ, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఇంగ్లీషు మీడియం, జగనన్న గోరుముద్ద, సబ్జెక్టు టీచర్, ట్యాబ్‌లు ఇచ్చే కార్యక్రమం కొనసాగిస్తాం

07


డా॥ వైయస్ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం
DR.YSR URBAN PRIMARY HEALTH CENTRE
మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్



# అందరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం

★ గుండె సంబంధిత రోగుల కోసం విశాఖ, గుంటూరు, కర్నూలులో 3 వైద్య హబ్‌లు మరియు గుంటూరు, కర్నూలు, విశాఖ, కడప, కాకినాడ, అనంతపురంలో క్యాన్సర్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం

## వచ్చే 5 ఏళ్లూ కొనసాగిస్తాం

- వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం మరియు జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్య ఆసరా కొనసాగిస్తాం
- 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడంతో అందుబాటులోకి మొత్తం 2,550 ఎంబీబీఎస్ సీట్లు, 2,737 పీజీ మెడికల్ సీట్లు
- కొత్తగా 17 నర్సింగ్ కాలేజీలు, అందుబాటులోకి 1,020 నర్సింగ్ సీట్లు
- నాడు-నేడుతో పీహెచ్‌సీలు, మెడికల్ కాలేజీల రూపురేఖలు మారుస్తాం




మీ డ్రీమ్స్, నా స్కీమ్స్

జగన్ అజెండా

వైయస్ఆర్ కాంగ్రెస్



# విప్లవాత్మక సుపరిపాలన

- పెన్షన్ కానుకను రూ.3000 నుంచి రూ.3500కు క్రమంగా పెంచుకుంటూ పోతాం. వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్‌ను గడప వద్దకే అందిస్తాం
- రూ. 25 వేల వరకు జీతం పొందే ఆప్కాస్, అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా విద్య, వైద్యానికి, ఇళ్లకు సంబంధించిన అన్ని నవరత్న పథకాలూ వర్తింపజేస్తాం
- జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి ఏడాదికి రెండు సార్లు ఇంటి వద్దకే సర్టిఫికెట్లను అందిస్తాం

# 09




మీ డ్రీమ్స్, నా స్కీమ్స్
జగన్ అజెండా
వైయస్ఆర్ కాంగ్రెస్



# స్మార్ట్ సిటీలతో పురోగతి

- ప్రతి జిల్లా కేంద్రాన్ని రోడ్లు, డ్రైనేజి, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పార్కులు మరియు ఇతర సదుపాయాలతో స్మార్ట్ సిటీగా మార్చడానికి తొలిదశలో రూ. 2,000 కోట్లు కేటాయిస్తాం
- మధ్య తరగతి వారి కోసం రూ. 2000 కోట్ల కార్పస్ ఫండ్‌తో ఎంఐజీ లేఅవుట్లను పట్టణ ప్రాంతాల్లో దశలవారీగా నిర్మిస్తాం
- రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేసేలా విశాఖను అభివృద్ధి చేస్తాం
- 60 శాతం ఖర్చును ప్రభుత్వం భరిస్తూ, ఇల్లులేని ప్రభుత్వ ఉద్యోగులకు తమ సొంత జిల్లాలోనే ఇళ్ల స్థలాలు ఇస్తాం







సిద్ధం!
















మేమంతా సిద్ధం!



మేమంతా సిద్ధం!





మరింత తెలుసుకోవడానికి,

ఈ QR CODEను స్కాన్ చేయండి

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

ysrcpofficial | ysrcongress | @YSRCParty